క్లుప్తంగా

'ఫ్యామిలీ డాక్టర్' పరిశీలన



రోగుల వివరాలను పరిశీలిస్తున్న లక్ష్మీతులసి

నరసన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని, రోగులకు ఉత్తమ సేవలు అందించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ, జిల్లా నోడల్ అధికారి లక్ష్మీతులసి అన్నారు. మండలంలోని దూకులపాడులో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా 104 సిబ్బంది ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఈ వైద్య శిబిరాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలన్నారు. డాక్టర్ అరవింద్‌ను ప్రశ్నించి ప్రజలు ఎలా వినియోగించుకుంటున్నారో తెలుసుకున్నారు. వైద్య శిబిరాలు నిర్వహించే ముందు గ్రామంలో అందరికీ ఈ విషయం తెలియజేయాలని ఆశ, ఏఎన్ఎంలకు సూచించారు. డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేత



రూ.10 వేలు అందజేస్తున్న సర్పంచ్, తదితరులు

నరసన్నపేట: మండల కేంద్రంలోని పెద్దపేట వీధిలో కోట్ని సీతాలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలి కుమార్తె ఉషశ్రీకి వైఎస్సార్ బీమా తక్షణ సహాయం రూ.10 వేలను శనివారం సర్పంచ్ బూరల్లి శంకర్ అందజేశారు. మిగిలిన రూ. 90 వేలు బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. వార్డు సభ్యుడు పి.కృష్ణ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాగోటి రాజారావు, గనగళ్ల శ్రీను తదితరులు ఉన్నారు.

వీహెచ్ఏకు సన్మానం



వీహెచ్ఏను సన్మానిస్తున్న లైన్స్ బ్లడ్ బ్యాంకు సిబ్బంది

సారవకోట: మండలంలోని కుమ్మరిగుంట గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న పశు సంవర్థక శాఖ వీహెచ్ఏ రవికుమార్ సాహును శ్రీకాకుళం లైన్స్ బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేస్తూ ఎందరికో ప్రాణదానం చేశారని, దీనికి గుర్తింపుగా సత్కరించారు. లైన్స్ సెంట్రల్ చైర్మన్ నటకుల మోహన్, మేనేజర్ సునీల్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు

సారవకోట: మండలంలోని అలుదు హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు నరసన్నపేట కొత్తవీధికి చెందిన కొండక చరణ్‌దీప్‌కు రూ.6 వేలు ఆర్థికసాయాన్ని శనివారం అందజేశారు. ఇటీవల దాతలే దిక్కు అనే శీర్షిక సాక్షి దినపత్రికలో ప్రచురితమైంది. దీనికి స్పందించిన హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు విరాళాలు సేకరించి చరణ్ దీప్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఎరువుల పంపిణీ



ఎరువులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ జ్యోతిలక్ష్మి, రామారావు

ఎల్.ఎన్.పేట: మండలంలోని మోదుగువలస ఆర్ఆర్ కాలనీ రైతు భరోసా కేంద్రం వద్ద శనివారం ఎరువులు పంపిణీ కార్యక్రమాన్ని ఎల్.ఎన్.పేట ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి ప్రారంభించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ఎరువులు పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. మండలంలోని లక్ష్మీనర్సుపేట ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ, జేసీఎస్ ఇన్‌చార్జి పెనుమజ్జి విష్ణుమూర్తి, బలగ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.



ఆమదాలవలస: జగనన్న ప్రజాసేవా కార్యాలయం వద్ద రక్తదానం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్



జలుమూరు: కొమనాపల్లిలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య



పాతపట్నం: నవజీవన్ అనాథ ఆశ్రమంలో విద్యార్థులకు చాపలు, స్వీట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆమదాలవలస: ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీ

జనహృదయ నేత వైఎస్సార్

- ఘనంగా దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి



ఆమదాలవలస: ఆమదాలవలసలో స్పీకర్ తమ్మినేని సీతారాంకు కేక్ తినిపిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వాడవాడలా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఆమదాలవలస నియోజకవర్గంలో స్పీకర్ తమినేని సీతారాం, నరసన్నపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, పాతటపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఎమ్మెల్యే రెడ్డి శాంతి, కాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మామిడి శ్రీకాంత్, వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రజారంజక పాలనతో జనహృదయ నేతగా గుర్తింపు పొందారని, ప్రజాసేవే పరమావధిగా, నిత్యం ప్రజల బాగోగుల కోసం పరితపించేవారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం ఎంతో మందికి పునర్జన్మనిచ్చిందని, జలయజ్ఞం ఎంతోమంది రైతుల ఆత్మహత్యలను ఆపగలిగిందని కీర్తించారు. ప్రతిఒక్కరూ వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. పలుచోట్ల రక్తదానం, వస్త్రదానం, వృద్ధులు, రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ వంటి పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



పాతపట్నం: ఆస్పత్రి కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస రూరల్: శ్రీనివాసాచార్యులపేటలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది



సరుబుజ్జిలి: సరుబుజ్జిలిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సారవకోట: సారవకోటలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు



నరసన్నపేట: నరసన్నపేటలోని పార్టీ కార్యాలయం వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, వైఎస్సార్‌సీపీ నాయకులు



హిరమండలం: హిరమండలంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



మెళియాపుట్టి: మెళియాపుట్టిలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఎల్.ఎన్.పేట: ఎల్.ఎన్.పేటలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలను వేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



సరుబుజ్జిలి: రావివలసలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ వందాన కృష్ణ, రైతులు



ఆమదాలవలస: పేదలకు దుస్తులు, గొడుగులు అందజేస్తున్న తమ్మినేని ఇందువతమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు తమ్మినేని వాణీసీతారాం



పొందూరు: పొందూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసిన నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు



పోలాకి: పిన్నింటిపేటలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య



సారవకోట: సారవకోటలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీ కృష్ణ, పార్టీ నాయకులు



పాతపట్నం: పాతపట్నంలో పేదలకు దుప్పట్లు పింపిణీ చేస్తున్న తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్



కొత్తూరు: కొత్తూరులో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు: కర్లెమ్మలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు లోతుగెడ్డ తిరుపతిరావు, రైతులు



బూర్జ: మదనాపురంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సంక్షేమ సారథి సీఎం జగన్



ఆమదాలవలస: వాంబేకాలనీలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



హిరమండలం: తంపలో ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- స్పీకర్ తమ్మినేని సీతారాం, పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఆమదాలవలస: రాష్ట్రంలో నేరుగా సంక్షేమ పథకాలు లబ్ధిదారులకే అందించడంతో ప్రజలంతా ఆనందంగా ఉన్నారని శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధి మెట్టక్కివలస 10వ వార్డులో గల వంబే కాలనీ, హాట్కో కాలనీ, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం జగన్ అమలు చేస్తున్న నవరత్న పథకాలను వివరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలు ఈ నాలుగేళ్లలో 98 శాతం నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. మున్సిపల్ కమిషనర్ రవి సుధాకర్, వైఎస్సార్‌సీపీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, వార్డు సచివాలయాల కో ఆర్డినేటర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు బోర చిన్నమనాయుడు, బొడ్డేపల్లి అజంత కుమారి, పార్టీ నాయకులు బొడ్డేపల్లి రవికుమార్, పొదిలాపు తిరుపతి, ఎ.విజయ్, కుప్పిలి సత్యనారాయణ, పొన్నాడ చిన్నారావు, సంపతిరావు రామారావు, మావిడి రమేష్, సాదు చిరంజీవి పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికం..

హిరమండలం: రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులకు గడప వద్దకే పథకాలు అందిస్తూ సంక్షేమ సారథిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని కల్లట సచివాలయం పరిధిలోని తంప గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. అధికారులు, గ్రామ వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో అందించిన సంక్షమ పథకాలు ప్రజలకు వివరించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకట రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, సర్పంచ్‌లు పి.పల్లవి, వి.చిరంజీవి, అప్పన్న, ఉపసర్పంచ్ వి.బాలరాజు, పీఏసీఎస్ డైరెక్టర్ ఎ.భాస్కరరావు, పార్టీ నాయకులు మామిడి చిరంజీవి, కృష్ణమూర్తి, జి.అప్పారావు, మల్లేశ్వరారవు, మీసాల రామరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

బదిలీ ఉపాధ్యాయుడికి సన్మానం



ఉపాధ్యాయుడును సన్మానిస్తున్న గ్రామస్తులు

పాతపట్నం: మండలంలోని కొదూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేసి బదిలీపై వెళుతున్న గోవిందరావును వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గురాడి అప్పన్న, గ్రామస్తులు శనివారం సన్మానించారు. జన్ని అప్పన్న, హెచ్ఎం అల్లాడ అప్పలస్వామి, మద్ది శంకరరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆమదాలవలస: 33/11 కేవీ సొట్టవానిపేట సబ్ స్టేషన్ పరిధిలో గల మెట్టక్కివలస మెయిన్ రోడ్డులో చెట్టు కొమ్మలు ఆదివారం ఉదయం తొలగించనున్నారు. ఈ మేరకు విద్యుత్ శాఖ ఏడీ జి.రామారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు ఊసవానిపేట, మెట్టక్కివలస, అమ్మనగర్ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం



కల్వర్టు వద్ద ఒరిగిన లారీ

హిరమండలం: మండలంలోని పాతహిరమండలం కల్వర్టు (వంతెన) వద్ద లారీ అదుపు తప్పింది. ఈ ఘటన శనివారం వేకువజాము మూడు గంటల సమయంలో జరిగింది. విశాఖపట్టణం నుంచి ఒడిశాలోని బరంపురం వైపు ఎరువుల లోడుతో లారీ వెళ్తుంది. డ్రైవర్ నిద్రలోకి జారుకున్నాడు. కల్వర్టుకు ఢీకొనడంతో పెద్ద శబ్దం వచ్చింది. డ్రైవర్ మేల్కొని అదుపుచేయడంతో పెను ప్రమాదం తప్పింది.

25 వరకు ఎల్‌సీడీ సర్వే

నరసన్నపేట: జిల్లాలో లెప్రసీ రోగుల నిర్ధారణ కోసం నిర్వహిస్తున్న ఎల్‌సీడీసీ సర్వే చురుగ్గా జరుగుతోందని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి ఎస్.అనురాధ అన్నారు. ఈ సర్వే జులై 25 వరకు జరుగుతుందన్నారు. వాస్తవానికి ఈ నెల 15తో సర్వే పూర్తిచేయాల్సి ఉండగా.. దీనిని ప్రభుత్వం పొడిగించిందన్నారు. ఉర్లాం పీహెచ్‌సీ పరిధిలోని లకిమేరలో శనివారం నిర్వహించిన ఎల్‌డీసీ సర్వేను పరిశీలించారు. ఉర్లాం పీహెచ్‌సీ వైద్యాధికారి గొలివి సుజాత, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బూర్జ: మండల వ్యాప్తంగా లెప్రసీ సర్వే నిర్వహిస్తున్నారు. బూర్జ గ్రామంలో శనివారం పీహెచ్‌సీ వైద్యాధికారి ఐ.పావని ఆధ్వర్యంలో లెప్రసీ సర్వే చేపట్టారు. హెల్త్ సూపర్‌వైజర్ లఖినాన సరోజిని, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం



అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట: రైతులకు అన్ని విధాలా అండగా ఉంటూ.. రైతు శ్రేయస్సే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. నరసన్నపేటలో రూ.1.21 కోట్లు వెచ్చించి నిర్మాణం చేపట్టిన అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయాధికారులు, గ్రామ సచివాలయ వీఏఏలు గ్రామాల్లో పర్యటించి రైతులకు అగ్రి ల్యాబ్ ప్రయోజనాలను వివరించాలని, ఎలా వినియోగించాలో తెలియజేయాలని సూచించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల కోసం రైతు భరోసాతోపాటు అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. అగ్రిల్యాబ్‌లో ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను తనిఖీలు చేసి నాణ్యత పరిశీలించేందుకు అవకాశం ఉందని వ్యవసాయ శాఖ ఏడీ రవీంద్రభారతి తెలిపారు.

నరసన్నపేట, జలుమూరు, పోలాకి, సారవకోట ఏఓలు సునీత, సురేష్, చిరంజీవులు, వెంకటరావు ల్యాబ్ ప్రయోజనాలను వివరించారు. నరసన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ దుంపల భాస్కరరావు, ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, పోలాకి మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు ముద్దాడ బైరాగినాయుడు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు శిమ్మ నేతాజీ, వైఎస్సార్‌సీపీ నాయకులు సురంగి నర్సింగరావు, బార్ల వేణుగోపాలరావు, పాగోటి ప్రభాకర్, ధర్మాన జగన్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం



నియామకపత్రాలు అందజేస్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

జలుమూరు: నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని, గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు పెడుతున్నామని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించిన జాబ్ మేళాను శనివారం ప్రారంభించారు. మొత్తం 13 కంపెనీల ప్రతినిధులు హాజరై.. 386 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించగా 129 మంది ఎంపికయ్యారు. వీరికి నియామకపత్రాలు అందించారు. ఎంపీ చంద్రశేఖర్ మాట్లాడుతూ యువత ఇటువంటి అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. పోలాకి జెడ్పీటీసీ సభ్యులు కృష్ణచైతన్య, ఎంపీపీ వాన గోపి, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కనుసు సీతారాం, వైస్ఎంపీపీ తంగి మురళీకృష్ణ, మండల సలహాదారు పైడి విఠలరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దామ మన్మథరావు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

19 మందికి కంటి పరీక్షలు

కొత్తూరు: మండలంలోని కురిగాం పీహెచ్‌సీ పరిధి మహసింగిగూడ గిరిజన గ్రామంలో వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం శనివారం నిర్వహించారు. 19 మందికి ఆప్తాలమిక్ ఆఫీసర్ ఇప్పిలి జానికరామయ్య కంటి పరీక్షలు నిర్వహించారు. 8 మందికి దృష్టిలోపం ఉన్నట్లు, ఇద్దరికి కంటి ఆపరేషన్ అవసమైనట్లు గుర్తించారు. మరో పది మందికి సాధారణ కంటి జబ్బులు ఉన్నట్లు చెప్పారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.